
# చివరి పేజీలు

**పి.వి.ప్రభాకరమూర్తి**

జీవితచరమాంకంలో ఆ వృద్ధస్నేహితులు ఆడిన వింత నాటకం



పరంధామయ్య గారు చెరువుగట్టు మీద కూర్చున్నారు. చిన్న చిన్న రాళ్లని అప్పుడప్పుడు చెరువులోకి విసురుతున్నారు. రాయి పడగానే పుట్టిన చిన్న చిన్న అలలు గుండ్రంగా మారి అలా అలా పెరిగి ఆఖరికి అంతమైపోతున్నాయి. రెండు రోజుల క్రిందట చెవినపడిన మాటలు ఆయన మనస్సులో పెద్ద అలజడే రేపాయి. చెరువులోని అల అంతమైపోతోంది కానీ, ఆయన మనసులో రేగిన అలకి అంతం లేనట్లుంది. ఆ అల అంతకంతకీ పెద్దదై ఆయన్ని చుట్టేసేలా ఉంది. ప్రశాంతంగా ఉండే పరంధామయ్యగారి మనస్సుని అల్లకల్లోలం చేసింది స్వయానా ఆయన కోడలు సుజాత.

☆ ☆ ☆


పరంధామయ్యగారు కూరల సంచీతో ఇంట్లో అడుగు పెట్టారు. కోడలి గొంతు తారాస్థాయిలో వినబడుతోంది. వినడం సంస్కారం కాకపోయినా వినబడుతున్నాయి కాబట్టి వినక తప్పలేదు. "ఇదిగో చూడండి మీ నాన్నని బతికున్నన్నాళ్లూ పోషించడం మన వల్ల కాదు. వృద్ధాశ్రమంలో ఆయన్ని చేర్పటానికి వివరాలు కనుక్కుంటానన్నారు. కనుక్కున్నారా! ఎప్పుడూ వెధవ ఆఫీసు గోలే తప్ప ఇంటి విషయాలు పట్టించుకు చావరా! కొడుకు కోడల్ని వదలి చద్దామని లేదు. ఏదో పదిహేనెకరాల భూమి, రెండు డాబాలు ఇచ్చినంత మాత్రాన జీవితాంతం పోషిస్తారా. ప్రతీ వయసుమళ్లిన వాడూ వందేళ్లు బ్రతకాలనుకోవడమే!" కోడలి అసలు స్వరూపం స్వయంగా అనుభవంలోకి వచ్చేసరికి పరంధామయ్యగారికి కళ్లు తిరిగాయి. ఎంత నంగనాచిలా ఉంటుంది. నేను ఎదురుపడేసరికి ఎంతో నమ్రతతో "మావయ్యగారూ కాఫీ తాగుతారా! మొన్న మా అమ్మా వాళ్లు తెచ్చిన జీడిపప్పు పాకం తింటారా" అంటుంది. బంగారం రంగులో ఉండే కోడలి మనసు ఇంత నలుపా! మూల్గింది ఆయన మనసు. ఆ రోజు నుంచి కోడలి ప్రవర్తనని గమనిస్తున్న ఆయనకి కోడలు మామూలు మనిషి కాదని అర్థమయింది. సున్నిత మనస్కుడైన పరంధామయ్య, కోడలు అన్న మాటలకి బెదిరిపోయారు. కోడలు అందమైన రాక్షసని, మాటల బాణాలతో రెండు మూడు నెలల్లో కాటికి పంపేస్తుందనటంలో ఏమాత్రం సందేహపడక్కరలేదని ఆయనకి అర్థమయింది.

అంతవరకూ టీవీ సీరియల్స్‌లో జరిగే సంఘటనలను చూసి అయ్యో అనుకునే ఆయన నిజజీవితంలో అటువంటి సంఘటన తను ఎదుర్కోవాల్సి రావడం ఊహించలేకపోతున్నారు. బయటి అమ్మాయిని కోడలిగా తెచ్చుకునే కంటే, మనవరాల్ని చేసుకుంటే ఇంట్లో కలిసిపోతుందని భావించిన పరంధామయ్యగారిని, కోడలి ప్రవర్తన విపరీతంగా బాధించింది. కోడలు మారడానికి కారణం అస్తమానం రాకపోకలు సాగించే వాళ్ల అమ్మానాన్నలేనని గ్రహించారు పరంధామయ్యగారు. కడివెడు పాలల్లో విషంబొట్టు పడితే ఏమవుతుందో ఆయనకు తెలిసొచ్చింది. కొడుకు ప్రవర్తన ఆయనకు బాధ కలిగించలేదు. ఎందుకంటే అమాయకుడయిన కొడుకు బాగుపడతాడనే, తెలివైన మనవరాల్ని వాడికి కట్టబెట్టారు. మొగుడూ పెళ్లాల్లో ఎవరో ఒకరు తెలివైన వారయితే ఆ సంసారం బాగుపడుతుందనే ఆయన ఆశ.

నిజానికి వాళ్ల సంసారానికి వచ్చిన ముప్పేమీ లేదు. మొగుడిని బంగారంలా చూసుకుంటుంది కోడలు. పెళ్లికి ముందు జాతకాలు చూపిస్తే ఇద్దరి జాత

కాలు అద్భుతంగా కుదిరాయి. అబ్బాయి, అమ్మాయి ఒకరిని ఒకరు పువ్వుల్లో పెట్టుకుని చూసుకుంటారు అన్నారు బ్రహ్మానందం పంతులుగారు. మొగుడిని మాత్రమే పువ్వుల్లో పెట్టి చూసుకుంటుందని, మిగలినవారి ఫోటోలకి పువ్వులు జల్లుతుందని అప్పుడు అర్థం కాలేదు. నెల రోజుల క్రిందట పరంధామయ్యగారికి అనారోగ్యం వచ్చి వీధిలో పడుకోబెట్టే స్థితికి వచ్చారు. కోడలు అడుగుపెట్టిన వేళావిశేషం వలన చావుదప్పి కన్నులొట్టబోయిందని అనుకున్న ఆయన ఆస్తినంతా ఊడ్చేసి కొడుకు పేర రాసేశారు. తను చేసిన తప్పును ఆ క్షణంలో ఆయన గుర్తించారు. కానీ చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం లాభం. కోడలి మాటలు విన్నాక ఇకమీదట నా అవసరం వారికి లేదని అర్థమయింది. ఏం చేయాలా అని ఆలోచించారు. బుర్ర బద్దలు కొట్టుకున్నారు.

☆ ☆ ☆



## నో బ్యాన్!

**త**నని బ్యాన్ చేస్తూ తమిళ నిర్మాతల కౌన్సిల్ తీసుకున్న నిర్ణయానికి నయనతార మెట్టు దిగి వచ్చింది. 'వయ్యా' సినిమాలో నటించడానికి తీసుకున్న అడ్వాన్సు అమౌంట్‌ని నిర్మాతకు తిరిగి ఇచ్చేసిందిట. దీంతో ఆమెపై విధించిన నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్టు ప్రకటించిన కౌన్సిల్ తిరిగి ఎప్పటిలాగే తమిళ చిత్రాల్లో నయనతార నటించవచ్చునని తేల్చింది. తనకు వున్న క్రేజ్‌ని దృష్టిలో పెట్టుకుని మొదట బెట్టు చేసిన నయనతార నిషేధం అస్త్రాన్ని ప్రయోగించేసరికి రూటు మార్చిందన్నమాట.

"పరంధామ ఉన్నాడా తల్లీ" అన్న పిలుపు వినబడి "ఆ! ఈ టైములో ఆయనగారు ఇంట్లో ఎందుకుంటారు? కొద్దిగా పావుకేజీ ఉప్మా మింగి వాకింగ్‌కి వెళ్లారు" విసురుగా బదులిచ్చింది టీవీ హాల్లోంచి కోడలు సుజాత. ఓ పది నిమిషాలకి కుర్చీ తెచ్చి అరుగు మీద పడేసినట్లుగా విసురుగా పెట్టి "వస్తారు కూర్చోండి" అని లోపలకి వెళ్లబోయినదల్లా అక్కడే నిలబడి, ఎందుకు వచ్చారు అన్నట్లుగా చూసింది. వచ్చిన వ్యక్తి వయస్సు దగ్గర దగ్గర అరవై ఉండచ్చు. జుట్టు అక్కడక్కడా తెల్లబడింది. తెల్ల పాంటు, తెల్ల చొక్కా వేసుకుని దర్జాగా ఉన్నాడు. ఓ సంచీ ఒళ్లో పెట్టుకున్నాడు. వీధిలో మారుతీకారు ఉంది. వీడెవడో తక్కువ వాడు కాదనుకుందో ఏమో, టీవీ ఆఫ్ చేసి వచ్చి "కాఫీ తీసుకుంటారా" అంది కోడలు విజ్జి. "వద్దు తల్లీ" అని చెప్పడం మొదలుపెట్టాడా వ్యక్తి.

"నా పేరు అప్పారావు. పాతికేళ్ల క్రితం మా ఊళ్లో అందరూ అప్పిగాడు అని పిలిచేవారు. ఇప్పుడు నాలుగు దబ్బులు పోగుచేశాను. అందుచేత అందరూ అప్పారావు అని పిలుస్తున్నారు. నాలుగయిదు కోట్లు వెనకేశాను. పిల్లలిద్దరూ అమెరికాలో ఉంటున్నారు. మీ మావగారు నేను చిన్ననాటి స్నేహితులం. నాకు నాలుగు ముక్కలు చదువు వచ్చిందంటే కారణం పరంధామే. వాడు ఆర్థికంగా ఆదుకోకపోయుంటే ఈ అప్పిగాడు ఈ రోజు లేడు అంటే అతిశయోక్తి కాదు. వాడిచ్చిన బంగారపు గొలుసు, వెయ్యి రూపాయల నగదు పెట్టుబడి పెట్టే నేను ఈ రోజు ఇంతవాడినయ్యాను. శత్రుశేషం, ఋణశేషం ఉంచుకోకూడదంటారు. మీ మావగారికి ఈ ఐదు లక్షలూ ఇచ్చిపోదామని వచ్చాను. ఆ సమయంలో వాడు చేసిన సహాయంతో పోలిస్తే ఈ డబ్బు సముద్రంలో ఇసుక రేణువు అని నాకు తెలుసు కానీ చేసిన సహాయాన్ని మరచిపోలేము కదా!" అప్పారావుగారు చెప్పుకుపోతున్నారు.

విజ్జి ఐదు లక్షలు అన్నమాట వినబడినప్పటి నుండి పిచ్చిదయిపోయింది. పరుగు పరుగున లోపలకి వెళ్లి పళ్లరసం కలుపుకొచ్చింది.


"తీసుకోండి పెదనాన్నగారూ! ఎప్పుడనగా వచ్చారు. పెద్దవయసు కదా. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకుంటూ ఉండాలి" అంటూ అప్పారావుగారికి గ్లాసు ఇచ్చింది.

"పరంధాముడి ఆరోగ్యం బాగుంటోందా తల్లీ" గ్లాసు కింద పెడుతూ అడిగారు అప్పారావుగారు.

"మావయ్యగారు బొత్తిగా నా మాట వినరు పెదనాన్నగారూ! నేనే దగ్గరుండి అన్నీ చూసుకుంటూ ఉంటాను. వారబ్బాయేమో పొద్దున్ననగా ఆఫీసుకు పోయి, ఎప్పుడో అర్థరాత్రి ఇంటికి చేరుకుంటారు. ఈమధ్యలో నేనేగా ఆయన ఆలనాపాలనా చూసుకోవలసినదానిని. ఉదయాన్నే లేవగానే జీడిపప్పు ఉప్మా చేస్తాను. మావయ్యగారికి ఆ ఉప్మా అంటే ఎంతో ఇష్టం. నేను టీ నీళ్లు తాగినా మావయ్యగారికి మాత్రం బోర్నవిటా ఇవ్వందే నా మనసు ఊరుకోదంటే నమ్మండి. మధ్యాహ్నం పూట చిక్కటి పాలు, రెండు మూడు పాలకోవా బిళ్లలు ఇస్తాను. మా అమ్మ పాలకోవా బ్రహ్మాండంగా చేస్తుందిలెండి. ఇవన్నీ చెప్పడం ఎందుకులెండి. మా అత్తగారు బతికుండగా ఆయన్ను ఎలా చూసుకునేవారో నేను కూడా అలాగే చూసుకుంటున్నాను" ఊపిరి తీసుకోడానికన్నట్లు ఆగింది విజ్జి.

"సరేనమ్మా. నీలాంటి కోడలు దొరకటం నిజంగా వాడి అదృష్టం" అన్నారు అప్పారావుగారు.

ఇంతలో పరంధామయ్యగారు వచ్చారు. వస్తూనే "ఎవరూ! అప్పిగాడే!" అంటూ అప్పారావుని కౌగిలించుకుని సోఫాలో పక్కనే కూర్చున్నారు. మాటల మధ్యలో ఇద్దరూ చిన్ననాటి ముచ్చట్లు చెప్పుకుంటూ, అప్పుడప్పుడూ కళ్లు తుడుచుకుంటూ స్నేహమాధు




ర్యాన్ని జుర్రుకుంటున్నారు. మధ్యాహ్నం భోజనాలయ్యాక "ఒరేయ్ పరంధామూ, పాతికేళ్ల క్రితం నువ్వు నాకు చేసిన సహాయానికి గుర్తుగా ఈ దబ్బు ఇస్తున్నాను. ఎట్టి పరిస్థితుల్లోనూ వద్దు అనడానికి వీల్లేదు. వద్దు అన్నావంటే నా మీద ఒట్టే"

పరంధామయ్యగారు ఏదో చెప్పబోయారు.

"మరింకేం మాట్లాడద్దు. వెంకటేశ్వరస్వామి హుండీలో అవి ఇవీ కానుకలు వేస్తాం. ఆయన లేనివాడనా! ఆయన మన జీవిత నావను, సక్రమంగా ప్రయాణించేలా చేస్తున్నందుకు, మన కోరికలు తీర్చినందుకు కృతజ్ఞతతో వాటిని హుండీలో వేస్తాం. నువ్వు నాకు దేవుడితో సమానం. కాబట్టి చేసిన సహాయానికి కృతజ్ఞతతో ఈ దబ్బు ఇస్తున్నాను అంతే" అంటూ సంచీ లోంచి ఓ పెట్టె తీసి పరంధామయ్యగారి చేతిలో ఉంచాడు. పెట్టె అంతా నగిషీలు చెక్కబడి, అందంగా ఉంది. ఇంక ఏమీ మాట్లాడలేనట్టుగా మొహం పెట్టి ఆ పెట్టెని అందుకున్నారు పరంధామయ్యగారు. కొంతసేపు పిచ్చాపాటీ మాట్లాడుకున్నాక "ఇక వెళ్తాను" అంటూ లేచారు అప్పారావుగారు. పరంధామయ్యగారు కారు వరకు వెళ్లి వచ్చారు.

ఇంట్లోకి వస్తూనే దబ్బు ఉన్న పెట్టెని బీరువాలో పెట్టి తాళం వేశారు పరంధామయ్యగారు. పిండి రుబ్బుతున్న సుజాత దృష్టంతా ఆ పెట్టెమీదే ఉంది. మావయ్యని కాకాపట్టి ఎలాగయినా అందులో దబ్బును సొంతం చేసుకోవాలనుకుంది. అనుకున్నదే తడవుగా కాకాపట్టే పనిలో మునిగిపోయింది. అప్పటివరకూ మావయ్య పేరు చెబితే విసుక్కునే సుజాత "ఏమండీ! మీ నాన్నగారి ఆరోగ్యం గురించి మీరు శ్రద్ధ తీసుకోవడం లేదు. ఉదయాన్నే ఆయన వాకింగ్‌కి వెళ్లేటప్పుడు మీరు కూడా సాయం వెళ్లచ్చు కదా! మన వీధిలో ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోయింది. పాపం ఆయనకేమో వయసు మీద పడింది. ఇంక ఏమీ మాట్లాడకుండా రేపటి నుండి మీరు కూడా ఆయనతోపాటు వాకింగ్‌కి వెళ్లాలి అంతే!" దుప్పటీ మడతపెడుతూ హుకుం జారీ చేసింది.

పెళ్లాం నాన్నకి రోజూ ఇచ్చే మర్యాద చూసే అప్పలాచారికి ఈ రోజు విజ్జి మాట్లాడే మాటలు ఆశ్చర్యానికి గురిచేశాయి. కానీ పెట్టె విషయం సుజాత ద్వారా తెలుసుకున్న అప్పలాచారి అస్సలు ఆశ్చర్యపోలేదు. ఎందుకంటే పెళ్లాం దబ్బు పిచ్చి అప్పలాచారికి బాగా తెలుసు. నవ్వి ఊరుకున్నాడు.

గుడికి వెళ్లి అప్పుడే వచ్చిన పరంధామయ్యగారికి, సుజాత ప్లేటుతో ఎదురయింది. "ఎక్కడివమ్మా ఇవి" కోడలి చేతిలోంచి ప్లేటు అందుకుంటూ అడిగారు.

"ఎక్కడివేంటండీ! మా అమ్మ పూతరేకులు చెయ్యడంలో అందెవేసిన చెయ్యి అని మీకు తెలుసు కదండీ! మా మావయ్యగారికి పూతరేకులంటే ప్రాణం. ఓ ఏభై పూతరేకులు చుట్టి పంపమని మొన్న ఫోను చేసినప్పుడు చెప్పాను. ఈ రోజు ఉదయం పాలేరుతో పంపింది" చెప్పింది సుజాత బీరువా వైపు చూస్తూ.

"ఓహూ! మీ అమ్మ పాలకోవా చెయ్యడంలోనే అందెవేసిన చెయ్యి అనుకున్నాను. పూతరేకులు చెయ్యడంలో కూడా ఎక్స్‌పర్టేనన్నమాట" అన్నారు పరంధామయ్యగారు.

పరంధామయ్యగారికి సకల మర్యాదలతో రెండేళ్లు ముందుకు కదిలాయి. విజ్జి పెట్టెలో దబ్బును ఊహించుకుంటూ కాలం గడిపేస్తోంది. ఓ రోజు మధ్యాహ్నం బోర్నవిటా ఇద్దామని గదిలోకి వెళ్లిన సుజాత మంచం మీద చలనం లేకుండా పడి ఉన్న పరంధామయ్యగారిని చూసింది. గబగబా సందు చివరి డాక్టరుని పిల్చుకొచ్చింది. పరంధామయ్యగారు పోయారన్న వార్త ఆయన చల్లగా చెప్పారు. సుజాత ఆనందంగా ఏడ్చింది. బీరువా వైపు చూస్తూ మరీ ఏడ్చింది.

పరంధామయ్యగారు పోయారని రెండు రోజుల తరువాత తెలుసుకున్న అప్పారావుగారు పరిగెత్తుకుంటూ వచ్చారు. భోరుభోరున ఏడ్చారు. వారిద్దరి మధ్యా చెలిమిని తల్చుకుని మరీ ఏడ్చారు. కొంతసేపు గడిచాక సుజాతని పిల్చి "అమ్మా సుజాతా! మీ మావగారి ఫోటో దగ్గర ఇదివరకు నేను ఇచ్చిన పెట్టె ఉంచమ్మా" అన్నారు అప్పారావుగారు. ఆయన నోటి వెంట ఆ మాట రావడమే ఆలస్యం బీరువా తెరచి పెట్టెను మావయ్య ఫోటో



## ప్రియ సోయగాలు

రాబోయే 'ద్రోణ' సినిమాలో ప్రియమణి అందాలు ప్రేక్షకుల్ని హుషారెక్కిస్తాయని టాలీవుడ్డంతా తెగ చెప్పేసుకుంటున్నారు. ఇందులో ఆమె ఓ వానపాటలో అయితే మరీ 'రొమాంటిక్' గెటప్‌లో డాన్సు చేసిందిట. అంతేకాకుండా సినిమాలో కొన్ని సీన్లలో అందాలు ఆరేయడంలో ఏమాత్రం మొహమాటపడలేదట. కమర్షియల్‌గా సక్సెస్ కావాలంటే 'ఈమాత్రం' డేరింగ్‌గా తెరపై కనిపించాలని భావిస్తున్నట్టుగా వుందిట.

దగ్గర పెట్టింది. పువ్వులదండ ఫోటోకి వేసింది. పెట్టె మీద ఓ మందార పువ్వు ఉంచింది. అప్పలాచారి అమాయకంగా తండ్రి ఫోటోవైపు చూస్తున్నాడు. అతనిది చిన్నపిల్లాడి మనస్తత్వమని అప్పారావుగారికి తెలుసు. అంతలో ఫోను వచ్చింది. సుజాత మాట్లాడింది. విషయం ఏమిటని అడిగారు అప్పారావుగారు. "మా అమ్మకి వంట్లో బావుండలేదట. ఇక్కడే అపోలోలో జాయిన్ చేశారట" కంగారుగా చెప్పింది.

"అయ్యో! అలాగా తల్లీ అయితే మీ ఇద్దరూ వెళ్లండి. నేను మీరు వచ్చేంతవరకూ ఉంటాను.



సాయంత్రం ఊరు బయలుదేర తాను. విషయం తెలుసుకుని నాకు ఫోన్ చేయండి" అన్నారు అప్పారావుగారు బాధగా. సుజాత సరేనని బయలుదేరింది మావయ్య ఫోటో దగ్గర ఉన్న పెట్టె వైపు బెంగగా చూస్తూ.


రెండు గంటలు గడిచాక సుజాత ఆయాసపడుతూ ఆటో దిగింది. ఎదురుగా తలకు దెబ్బ తగిలి కింద పడి ఉన్న అప్పారావుగారిని చూసి "బాబయ్యగారూ ఏమయింది" అడిగింది కంగారుగా.

"నువ్వు బయటకు వెళ్లాక ఎవరో ఇద్దరు రౌడీ వెధవలు వచ్చి, దౌర్జన్యంగా పర్సు లాక్కున్నారమ్మా! టీవీ, మీ మావయ్యగారి ఫోటో దగ్గరున్న పెట్టెను కూడా పట్టుకెళ్లిపోయారమ్మా" రక్తం తుడుచుకుంటూ చెప్పారు అప్పారావుగారు. "వెడుతూ వెడుతూ, పోలీసులకి చెప్పావా ఈ ఇంట్లో వాళ్లందరి పని అయిపోయినట్లే అని అన్నారమ్మా" చెప్పారు అప్పారావుగారు.

"బాబయ్యగారూ! ఆ దొంగ వెధవలే పథకం ప్రకారం అమ్మకి వంట్లో బాగోలేదని ఫోన్ చేసి, మనం బయటకు వెళ్లిన తరువాత ఇంటిని లూటీ చేద్దామనుకున్నారన్నమాట. దైవవశాత్తూ మీరు ఇంట్లో ఉన్నారు, లేకుంటే ఇల్లంతా దోచుకుపోయేవారే!" కళ్లు తుడుచుకుంటూ అంది సుజాత.

"అయితే నేను పోలీసు స్టేషన్ వరకూ వెళ్లొస్తానమ్మా" అన్నారు అప్పారావుగారు.

"అయ్యో! బాబయ్యగారూ అంత పని చెయ్యకండి. టీవీ, ఆ పెట్టెతో సరిపెట్టుకున్నారు. లేకుంటే ఇల్లంతా గుల్లయిపోను. పోలీసులకి చెప్తే ప్రాణం తీస్తానన్నారు గదా! ప్రాణం కన్నా వెధవ టీవీ, లోపల ఏముందో తెలియని ఆ పెట్టె ముఖ్యమా చెప్పండి. రెండేళ్ల నుంచీ ఐదు లక్షలు ఐదు లక్షలని అడ్డచాకిరీ చేశాను. ముదనష్టపు పెట్టె పోతేపోయింది. దయచేసి పోలీసు స్టేషన్‌కు మాత్రం వెళ్లకండి" కంగారుగా అంది విజ్జి.




"నాకు మాత్రం చాలా బాధగా ఉందమ్మా. ఓ పక్కన పరంధామ్ పోయి బాధ పడుతుంటే, మరోపక్క ఇలా దొంగతనం జరగడం నిజంగా దురదృష్టం తల్లీ" అంటూ బయలుదేరారు అప్పారావుగారు.

"బాబయ్యగారూ పోలీసు స్టేషన్‌కు కానీ వెళ్లేరు" వీధిగుమ్మం వరకూ వచ్చి సాగనంపింది విజ్జి.

అప్పారావుగారు సందు తిరిగారో లేదో లోపలికొచ్చి మావగారి ఫోటోకి వేసిన దండ తెంపేసి, దాన్ని పాతసామాన్ల గదిలో పడేసింది విజ్జి.

అప్పారావుగారు గుడి మండపంలో కూర్చుని 'ఓ భగవాన్! పరంధాముని కోడలి సూటిపోటి మాటల నుండి రక్షించడానికి, ఆయన చివరి రోజుల్లో తిండికి మొహం వాచి చచ్చిపోవడం ఇష్టం లేక, పరంధాముకి ఇష్టం లేకపోయినప్పటికి ఆడిన నాటకంలో వాడిని కూడా ఓ పాత్రధారిని చేసినందుకు క్షమించు స్వామీ! వాడి జీవితపు చివరి పేజీలో అద్భుతమైన ముగింపు ఉండటానికి నేను, పరంధాము చేత బలవంతంగా ఆడించిన నాటకం రక్తి కట్టించినందుకు నీకు సర్వదా కృతజుడను. ఏమాత్రం కృతజ్ఞత లేని కోడలికి, తన దారిలోనే వెళ్లి, జీవితం చివరిపేజీల్లో అక్షరం ముక్కల కోసం వెతుక్కోకుండా ఉండడానికి తప్పయినా ఒప్పయినా చక్కటి ముగింపు ఇచ్చినందుకు నాకు తృప్తిగా ఉంది' అనుకున్నారు అప్పారావుగారు. పరంధాముడి ఆత్మ కూడా తృప్తిగానే ఉంటుందని అనుకుంటూ ఎర్ర రంగు తుడుచుకోవడానికి వీధికుళాయి దగ్గరకు నడిచారు అప్పారావుగారు.

☆

## అమృత పెళ్లి?

త్వరలోనే బాలీవుడ్ భామ అమృతా అరోరా పెళ్లి జరగబోతోందనే వార్త గుప్పుమంది. తన ప్రియుడు షకీల్‌ని అమృత మార్చి మొదటి వారంలో వివాహం చేసుకోబోతోందిట. అమృత అక్క మలైకా అరోరా తన సోదరి వివాహ సన్నాహాల్లో తెగ బిజీగా వుందని సినీజనాల ఉవాచ. వీరి పెళ్లి మొదట ఒక చర్చిలో జరిగిన తర్వాత మళ్లీ 'నిఖా' కూడా జరుగుతుందని సన్నిహితులు చెబుతున్నారు. పెళ్లి తర్వాత అక్క మలైకా మాదిరిగానే అమృత కూడా సినిమాల్లో కంటిన్యూ కావచ్చు.